www.prajasakti.com
ప్రజాశక్తి



ఏపి సార్వత్రిక విద్యాపీఠం అడ్మిషన్లు ప్రారంభం : కలెక్టర్

ఏలూరు: ఏపి సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్యా విధానం ద్వారా అందిస్తున్న పదో తరగతి, ఇంటర్ కోర్సులను కొనసాగించేందుకు అడ్మిషన్లు ప్రారంభించినని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక దూర విద్యావిధానం ద్వారా చదువు మళ్లీ కొనసాగించి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఇంటర్‌నెట్, ఏపి ఆన్‌లైన్, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రవేశం పొందే అవకాశం ఉందన్నారు. పదో తరగతికి 14 సంవత్సరాలు నిండి చదవగలిగి, రాయగలిగిన పరిజ్ఞానం కలవారు అందరూ అర్హులేనన్నారు. 15 సంవత్సరాలు నిండి పదో తరగతి పూర్తయిన వారంతా ఇంటర్ కోర్సు చదువుకునే అవకాశం ఈ విధానం ద్వారా కల్పించారన్నారు. ఇతర వివరాలకు డిఇఒ, డివైఇఒ, ఆర్‌జెడి, ఎంఇఒ, లేదా సమీపంలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, హైస్కూల్ హెచ్‌ఎంను సంప్రదించాలని సూచించారు.

ఉక్కపోత.. జ్వరాలు..!

వేసవిని తలపిస్తున్న ఎండలు

వాతావరణ మార్పులతో జ్వరాల విజృంభణ

డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో జనం అవస్థలు

ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీతో ప్రజలు విలవిల

డెంగీ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ దోపిడీ



ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఒకపక్క ఉక్కపోత, మరోపక్క జ్వరాలతో రెండు జిల్లాల ప్రజలు విలవిల్లాడుతున్నారు. వేసవిని తలపిస్తూ ఎండలు, అంతకు మించి ఉక్కపోతతో జనం అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉదయం 11 గంటలకే బయట తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇళ్లలో ఉన్నా వేడికి తట్టుకోలేని పరిస్థితి ఉంది. ఫ్యాన్ల గాలి సైతం వేడిగా ఉండటంతో జనం అల్లాడిపోతున్నారు. ఎసి, కూలర్ సదుపాయం ఉన్నవారు గంటల తరబడి అక్కడే సేద తీరుతున్నారు. వాతావరణంలో మార్పులతో జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో జనం విలవిల్లాడుతున్నారు. ప్రతి ఇంట్లోనూ ఒకరిద్దరు జ్వర పీడితులుగా ఉన్నారు. ఆసుపత్రులన్నీ జ్వర బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఏలూరు జిల్లావ్యాప్తంగా 157 డెంగీ కేసులు నమోదవ్వగా అత్యధికంగా జులై, ఆగస్టు నెలలోనే ఉన్నాయి. ఏలూరు పట్టణంలో 17 వరకూ డెంగీ కేసులు నమోదయ్యాయి. మలేరియా జ్వరాలు ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 56 కేసులు నమోదయ్యాయి. టైఫాయిడ్ జ్వరాలైతే 1600కుపైగా నమోదైనట్లు లెక్కలు చెబుతున్నాయి. గడచిన రెండు నెలల్లో జ్వరాల విజృంభణ ఎక్కువగా ఉంది. వాతావరణంలో నెలకొన్న పరిస్థితులు జ్వరాల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రికి రోజువారీగా జ్వరాలతో వచ్చే రోగులు 50 మంది వరకూ ఉండగా ప్రస్తుతం 200 మందికిపైగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రయివేటు ఆసుపత్రుల్లోనూ జ్వర బాధితుల సంఖ్య రోజుకు 50 మంది వరకూ ఉంటున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లోనూ, ఆర్‌ఎంపిల వద్ద సైతం జ్వర బాధితులు బారులు తీరుతున్న పరిస్థితి ఉంది.

ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీతో జనం విలవిల

జ్వర బాధితుల వద్ద ప్రయివేటు ఆసుపత్రులు భారీగా దోచేస్తున్న పరిస్థితి ఉంది. నిబంధనల ప్రకారం ఏలూరు జిల్లాలో డెంగీ నిర్ధారణకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రభుత్వాసుపత్రుల్లో మాత్రం నిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. అయితే ప్రయివేటు ల్యాబ్‌ల్లో పరీక్షలు చేసి డెంగీ ఉన్నట్లు చెప్పి రోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదే అదునుగా పెద్దఎత్తున జేబులు గుల్ల చేస్తున్నారు. సాధారణ జ్వరానికి సైతం టెస్టులు, మందులు పేరుతో కనీసంగా రూ.ఐదు వేలు గుంజుతున్నారు. డెంగీ అంటూ భయపెట్టి రూ.30 వేల నుంచి రూ.40 వేలు వరకూ పిండేస్తున్నారు. దీంతో సామాన్య ప్రజానీకం అప్పు తెచ్చి ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తున్నారు. జ్వరాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా నలిగిపోతోంది. వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆర్‌ఎంపి, పిఎంపిలకు హెచ్చరికలు జారీ చేయడం తప్ప ప్రయివేటు ఆసుపత్రుల్లో దోపిడీపై మాత్రం నోరు విప్పడం లేదు. డెంగీ జ్వరాలపై సరైన అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడం కారణంగానే రోగులను ప్రయివేటు ఆసుపత్రులు మోసగిస్తున్నాయనే చర్చ సాగుతోంది. డెంగీ పరీక్షలపై జనాలకు అవగాహన కల్పించాల్సిన పరిస్థితి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వాసుపత్రుల్లోనూ వైద్య సదుపాయాలు మరింత పెంచాలని అంతా కోరుతున్నారు. అంతేకాకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరాలపై డ్రైవ్ నిర్వహిస్తేనే ప్రజలకు మేలు జరిగే అవకాశం ఉంది.

పది నిమిషాల్లో అర్జీ పరిష్కారం

విభిన్న ప్రతిభావంతునికి డయాస్పె ప్లేయర్ అందించిన కలెక్టర్ వెట్రిసెల్వి



డయాస్పె ప్లేయర్ అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

'నేను ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. విభిన్న ప్రతిభావంతుడినైన నా విద్యాభ్యాసానికి డయాస్పె ప్లేయర్ చాలా అవసరం. మీరు ఆ పరికరం నాకు సమకూర్చాలని కోరుకుంటున్నాను' ఇది ఏలూరు కండ్రికగూడెంకి చెందిన కందుల మిలన్ శ్యామ్ (17) సోమవారం ఉదయం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్విని కలిసి అందించిన అర్జీ. అర్జీ అందించామూ సంబంధిత అధికారులకు అర్జీ పంపిస్తామని, లేదా సదరు అధికారులకు కలెక్టర్ ఆదేశిస్తారని భావించాడు. అయితే ఆ అర్జీ స్వీకరించిన కలెక్టర్ వెట్రిసెల్వి స్పందన మరోలా ఉంది. అర్జీదారుడిని అక్కడే కొద్దిసేపు వేచిఉండమని చెప్పారు. ఆ వెంటనే విభిన్నప్రతిభావంతుల శాఖ అధికారులతో మాట్లాడి డయాస్పె ప్లేయర్ వెంటనే రప్పించారు. పది నిమిషాల్లో ఆ ప్లేయర్‌ను శ్యామ్‌కు అందజేసి బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు. అడిగిన వెంటనే నిమిషాల వ్యవధిలో ప్లేయర్ అందించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు కూడా కలెక్టర్ స్పందనపై అచ్చెరువొంది... ఆపై కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు. ఇంతకూ ఈ డయాస్పె ప్లేయర్ అంటే ఏమిటని అనుకుంటున్నారా.. 'క్లాస్‌రూములో బోర్డుపై చెప్పిన విషయాన్ని రికార్డు చేసుకుని ఇంటి దగ్గర వాటిని తిరిగి వినేందుకు ఈ డయాస్పె ప్లేయర్ ఉపయోగపడుతుంది.'

అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

'మీకోసం'లో (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) అందిన అర్జీలను నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్‌ఒ డి.పుష్పమణి, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.ముక్కంటి, కె.భాస్కర్ పాల్గొన్నారు. 184 అర్జీలు మీకోసంలో నమోదయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్జీల పరిష్కార రేటును పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందిందీ.. లేనిదీ పరిశీలించాలన్నారు. అర్జీలు పెండింగ్, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కార తీరు ఉండాలన్నారు. వార్షిక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి హౌస్ టూ హౌస్ పరిశీలనను బిఎల్‌ఒలు చేపట్టాలని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల నమోదుకు సంబంధిత 6, 7, 8 దరఖాస్తుల పెండింగ్ ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. విష జ్వరాలపై అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విష జ్వరాలు, డెంగీ వంటి వాటిపై మైక్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలివ్వాలి

భూస్వాములకు ప్రొటెక్షన్ ఆర్డర్ చట్టవిరుద్ధం

దాన్ని తక్షణమే రద్దు చేయాలి

సిపిఎం ధర్నాలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి



ధర్నాలో నినదిస్తున్న నేతలు, గిరిజనులు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

బుట్టాయిగూడెం మండలం చేనువారిగూడెం గ్రామ పంచాయతీ శివార్లలో మర్లగూడెం రెవెన్యూ భూముల్లో 25 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలివ్వకపోగా భూస్వాములకు అండగా రెవెన్యూ అధికారులు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇవ్వడం చట్టవిరుద్ధమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు టి.రామకృష్ణ అధ్యక్షత వహించగా రవి మాట్లాడారు. గత ఆర్‌డిఒ ఝాన్సీరాణి వైఖరిని ఖండించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న ఎల్‌టిఆర్ భూముల్లో జంగారెడ్డిగూడెం, మైసన్నగూడెం, శ్రీనివాసపురం భూస్వాములకు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. 1/70 చట్టం, ఎల్‌టిఆర్ భూములకు చట్టవిరుద్ధంగా ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్లను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.జీవరత్నం, నేతలు మనకు వెంకటేశ్వరరావు, కోసం పుల్లయ్య దేవి, అందుగుల ప్రభాకరరావు, జి.సూర్య కిరణ్ తదితరులు, గిరిజనులు పాల్గొన్నారు.

అశీలు పేరిట దోపిడీపై చర్యలు తీసుకోవాలి

ఆర్‌డిఒకు డివైఎఫ్ఐ వినతి



ఆర్‌డిఒకు వినతి అందిస్తున్న నేత

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణ పరిధిలో అశీలు వసూలు పేరిట సాగుతున్న దోపిడీని అరికట్టి, సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ కోరారు. ఈ మేరకు సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ అద్దయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అశీలు వసూలు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పట్టణ పరిధిలోని చిరు వ్యాపారస్తులు రోడ్డు పక్కనే చేపలమ్ముకునే మత్స్యకారులు, లారీ, మినీ వ్యాన్, ట్రక్కు ఆటో సంబంధిత వాహనదారుల నుంచి అధిక అశీలు వసూలు చేయడమే కాకుండా చట్టవిరుద్ధంగా రకరకాల రశీదులు ఇవ్వడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ అశీలు వెనుక తతంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా అశీలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పట్టణాభివృద్ధికి సంబంధించిన వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద కోరినా సరైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాల్టీలో ఈ వ్యవహారాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూర్యకిరణ్ డిమాండ్ చేశారు.

ఫ్రీహోల్డ్ భూములపై విచారణ జరిపించాలి: సిపిఎం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఫ్రీ హోల్డ్ భూములపై విచారణ జరిపించాలని, అర్హులైన దళితులు, పేదలకు ఆ భూములపై హక్కు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సెప్టెంబర్ మొదటివారంలో రాష్ట్రవ్యాప్తంగా 'మీ భూమి-మీ హక్కు' పేరుతో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభల్లో ఫ్రీ హోల్డ్ భూములపై విచారణ జరిపించాలని, అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన దళితులు, పేదలకు ఆ భూములు పంచి హక్కు కల్పించాలని కోరారు. కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భూసమస్యలకు చెందిన అర్జీలు రావడం చూస్తుంటే రాష్ట్రంలో భూముల విషయంలో ఎంత అన్యాయం, అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్, ఇనామ్ భూముల విషయంలో అక్రమాలు పెద్దఎత్తున జరిగినట్లు ప్రభుత్వం గుర్తించిందని, చాలా చోట్ల డి-పట్టాలను కూడా గిఫ్ట్ ఇచ్చినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు.

జిల్లాలో అసైన్డ్ ల్యాండ్ 75,407 ఎకరాలు ఉండగా నిషేదిత జాబితా నుండి తొలగించిన భూమి 17,230 ఎకరాలుగా ఉందని లెక్కలు చెబుతున్నాయని, ప్రభుత్వం ఈ లెక్కల వివరాలను బయట పెట్టాలని, ఏఏ భూములు ఎవరెవరి పేరుతో ఉన్నాయో, గత ప్రభుత్వం ఎవరికి కట్టబెట్టిందనే వివరాలు సెప్టెంబర్‌లో జరిగే రెవెన్యూ గ్రామసభల్లో బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 'మీ భూమి - మీ హక్కు' పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, అవినీతి, భూదందా వివరాలు బయట పెట్టాలని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన దళితులు, పేదలకు పంచాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న వేలాది ఎకరాల అసైన్డ్, సీలింగ్ భూములు పేదలకు పంచాలని కోరారు. గత ప్రభుత్వ అసైన్డ్ చట్ట సవరణను ఈ ప్రభుత్వం సమర్ధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

వలస బాధిత కుటుంబానికి అండగా కలెక్టర్

స్వగ్రామం చేర్చేందుకు చర్యలు

ఏలూరు: వాచ్‌మెన్ ఉద్యోగం కోసం సుధీర్ ప్రాంతం నుంచి ఏలూరు రైల్వేస్టేషన్‌కు వచ్చి సంబంధిత వ్యక్తుల ఆచూకీ తెలియకపోవడంతో ఒక కుటుంబం నిరాశ్రయులుగా మిగిలింది. గత నాలుగు రోజులుగా ఏలూరు రైల్వేస్టేషన్‌లో నిరాశ్రయులుగా ఉన్న ఆ కుటుంబం సోమవారం ప్రజా పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమానికి వచ్చి తమ గోడుని జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వికు విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ కుటుంబ పెద్ద కర్రేగొర్ల నాగేశ్వరరావు చెప్పిన సమస్యను విని వాచ్‌మెన్ ఉద్యోగం కోసం ఒక వ్యక్తి చెప్పిన మాట విని విశాఖపట్నం జిల్లా గంపరాయి నుంచి ఏలూరు తన కుటుంబం వచ్చిందని, తీరా ఏలూరు రైల్వే స్టేషన్‌కు వచ్చాక తమను రమ్మన్న సదరు వ్యక్తి ఆచూకీ లేకపోవడంతో గత నాలుగు రోజులుగా దిక్కుతోచని పరిస్థితుల్లో వున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ సదరు కుటుంబం కోరిన విధంగా వారిని ఆదుకుని మానవత్వం చాటుకున్నారు. వారి స్వగ్రామం చేరేందుకు ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. వారి దుస్థితిని గమనించిన కలెక్టర్ వన్ స్టాప్ సెంటర్ ద్వారా నూతన వస్త్రాలు ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. దీనిపై జిల్లా అధికారులందరూ కూడా కలెక్టర్ తీసుకున్న చర్యలకు అభినందనలు తెలిపారు.

జూనియర్ డాక్టర్‌పై హత్యాచారాన్ని ఖండిస్తూ నిరసనలు



ఏలూరు అర్బన్ : సర్వజన ఆసుపత్రి వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఇటీవల కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ ఏలూరు సర్వజన ఆసుపత్రిలో వైద్యులు వినూత్నంగా నిరసన తెలిపారు. సోమవారం ఆస్పత్రిలో రక్తపు మరకలను పోలిన ఎర్రని మరకలతో నిండిన వైద్యులు ధరించే తెల్లకోటును చెట్టుకు వేలాడతీసి, వైద్యులపై జరుగుతున్న హింసను ప్రతిబింబించేలా 'తెల్ల కోటు ఎర్రబారుతుంది' అనే స్లోగన్ ఆ కోటుపై రాసి వినూత్నంగా తమ నిరసన తెలియజేశారు. వైద్యులపై, వైద్య విద్యార్థులపై జరిగే హింసను అరికట్టాలని, బాధితురాలికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య యావత్ దేశం సిగ్గుపడేలా ఉందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ కావ్య, డాక్టర్ శ్రీలేఖ, డాక్టర్ లిల్లి, డాక్టర్ సంధ్య, డాక్టర్ నీలిమ, డాక్టర్ వోనా పాల్గొన్నారు.

కుక్కునూరు : కలకత్తాలోని వైద్యవిద్య కళాశాలలో ఓ జూనియర్ డాక్టర్‌పై కొంతమంది దుండగులు హత్యాచారం చేసి పైశాచికంగా వ్యవహరించి హత్యచేయడాన్ని నిరసిస్తూ రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కాదు రక్షణ కావాలి అను నినాదంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని శ్లోక స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులందరూ కలిసి కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. శ్లోక స్కూల్ యజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్ : మహిళలపై ఆకృత్యాలకు, హత్యలకు పాల్పడకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చట్టం తీసుకురావాలని మహిళా సమాఖ్య ఐక్యవేదిక డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను నియంత్రించాలని కోరుతూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని మాట్లాడుతూ ఇటీవల కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు హైమవతి, కార్యదర్శి శ్యామలా రాణి, ఐహెచ్‌ఆర్‌సి జిల్లా కార్యదర్శి ఎం.శిరీష, జి.సరస్వతి పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్: జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఘటనకు సంఘీభావంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏలూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ భవన్ నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, కలకత్తాలోని జూనియర్ డాక్టర్‌పై అత్యాచార, హత్య ఘటన ఎంతో దారుణమని, ఇలాంటి ఘటనలు జరగకుండా దోషులను కఠినంగా శిక్షించడానికి భారతదేశంలో ప్రత్యేకమైన చట్టాలను రూపొందించాలని కోరారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం, డాక్టర్ ఆర్‌ఎస్‌ఆర్‌కె.వరప్రసాదరావు, ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనేరు సీతారాం, భీమవరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి న్యూటన్, విద్యార్థులు పాల్గొన్నారు.



కుక్కునూరు : కొవ్వొతులతో నిరసన తెలుపుతున్న చిన్నారులు

అక్రమాలపై విచారణ చేపట్టాలి : ఎంఎల్‌ఎ

దెందులూరు: వైద్యం పేరుతో ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఏలూరు పత్తేబాదకి చెందిన ప్రభ హాస్పిటల్ వైద్యులపై తగిన చర్యలు తీసుకుని మరొకరికి ఈ విధంగా కష్టం కలగకుండా చూడాలని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని కోరారు. ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశం మందిరంలో సోమవారం ఉదయం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలువురు నాయకులు, బాధితుల కుటుంబాలతో కలిసి ఆయన కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలపై వినతులు సమర్పించారు. పెదవేగి మండలం వేగివాడకు చెందిన ఇద్దరు చిన్నారులు ఏలూరులోని ప్రభ ఆసుపత్రిలో వైద్యం పొందగా, వైద్యం వికటించి చిన్నారుల బంగారు భవిష్యత్‌కి ఇబ్బందిగా మారిందని, భాదితులు విషయం తెలిపినా కూడా ఆసుపత్రి వైద్యులు సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారని, అటువంటి వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై ప్రభుత్వ వైద్య బృందంతో కమిటీ వేసి, విచారణ చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పెదవేగి మండల అధ్యక్షులు బొప్పన సుధా, సత్యనారాయణ పాల్గొన్నారు..

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తే రాఖీ


ఎంఎల్‌ఎలకు రాఖీ కట్టిన పలువురు



ఏలూరు సిటీ : ఎంఎల్‌కు రాఖీ కడుతున్న మహిళలు

ఏలూరు సిటీ: వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధన్ అని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి పేర్కొన్నారు. తోబుట్టువుల అనురాగాన్ని చాటుకునే రక్షాబంధన్ రోజున ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అక్కాచెల్లెమ్మలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు పవర్ పేటలోని టిడిపి కార్యాలయంలో సోమవారం రక్షాబంధన్ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలువురు మహిళలు ఎంఎల్‌ఎ బడేటి చంటికి రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఎంఎల్‌ఎగా బాధ్యతలు స్వీకరించిన తాను రాబోయే కాలంలో మహిళలందరికీ అన్నగా తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. తవ్వా అరుణకుమారి పాల్గొన్నారు.

దెందులూరు : తనపై ఎంతో అభిమానం చూపిస్తున్న నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఆడపడుచుకు ఒక అన్నగా, తమ్ముడిగా, బిడ్డగా అన్ని విధాల తాను అండగా ఉంటానని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గ మహిళలకు భరోసా ఇచ్చారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం ఉదయం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన కూటమి మహిళా నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎంఎల్‌ఎకు రాఖీ కట్టారు. ప్రతి ఒక్క ఆడపడుచు చూపిన అభిమానం వెలకట్ట లేనిదని ఎంఎల్‌ఎ అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుడిపూడి రేవతి, పాల్గొన్నారు.



దెందులూరులో..

బహుజన ఆఫీసర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ లలిత ఆధ్వర్యంలో ఏలూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య(చంటి)ని కలిసి రాఖీపూర్ణిమ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలావాలతో సత్కరించి, రాఖీలు కట్టడమైంది. నాగమణి, భ్రమరాంబ, కుమారి, జ్యోతి, దేవరకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హత్యాచారయత్న నిందితులను కఠినంగా శిక్షించాలి



జెసికి వినతిని అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరులో మహిళపై మద్యం మత్తులో ముగ్గురు యువకులు హత్యాచారయత్నంకు పాల్పడిన ఘటనను ఖండిస్తూ సోమవారం సిపిఐ, సిపిఎం అఖిల నాయకుల బృందం జెసి, ఎఎస్‌పిను కలసి వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్‌లు మాట్లాడుతూ ఏలూరులో మహిళపై జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు జరపాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మహిళలపై ఇటువంటి అఘాయిత్యాలు జరగకుండా కఠినచర్యలు చేపట్టాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో అత్యాచారాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సినిమాలలో అశ్లీలత, హింసను నిరోధించాలని, ఇంటర్నెట్‌లో పోర్న్ వీడియోలు నిషేధించాలని డిమాండ్ చేశారు. ఏలూరు అత్యాచారయత్న బాధితురాలు కుటుంబ పనులు లేక పొట్టకూటి కోసం స్వగ్రామం నుంచి ఏలూరు వచ్చి నివసిస్తుందని, ఆమెకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, హాస్టల్‌లో ఉండి స్కూలుకు వెళుతున్నారని తెలిపారు. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం, తదితర వార్తలపై దర్యాప్తు చేయాలని వారు కోరారు. సిపిఐ నగర కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఎం నగర కమిటీ సభ్యులు వివివిఎన్.ప్రసాద్, సిపిఐ మహిళ సమాఖ్య నాయకులు ఎ.లక్ష్మీ ఇందిరా పాల్గొన్నారు.

ఆర్‌జెయుకెటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా లక్ష్మణరావు

నూజివీడు టౌన్: ఆర్‌జెయుకెటి నూజివీడు క్యాంపస్‌కు కొత్త అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ బి.లక్ష్మణరావు నియమితులయ్యారు. ఈయన ఈ పదవిలో ఏడాది పాటు కొనసాగుతారు. గతంలో తాను డీన్ అకాడమిక్స్, చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా కూడా పనిచేశారు. వరిపాలనాధికారిగా ఈనెల 19, 20వ తేదీల్లో క్యాంపస్‌లో కొత్తగా చేరే విద్యార్థుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. డైరెక్టర్ ఆచార్య ఎం.చంద్రశేఖర్, ఇతర పరిపాలనాధికారులు కొత్తగా నియమింపబడిన పరిపాలన అధికారికి అభినందనలు తెలిపారు.

దోమల నిర్మూలనకు స్ప్రే

ఏలూరు సిటీ: స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా మలేరియా నివారణ వారోత్ 4వ డివిజన్‌లోని శ్రీరామనగర్ స్కూల్ రోడ్డు, మారుతి నగర్, నాగేంద్ర కాలనీ, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్ నిర్వహించారు. మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్, ఖాళీ స్థలంలోఉన్న నిలవనీటిలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యక్తిగత, గ్రూప్‌లోన్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు సిటీ: 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వ్యక్తిగత, గ్రూప్‌లోన్స్‌కు అర్హులైనటువంటి మైనారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా మైనారిటీ ఆర్థికసంస్థ కార్యనిర్వాహక సంచాలకులు ఎస్‌ఎస్.కృపావరం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, కలెక్టరేట్ కాంపౌండ్, ఏలూరు లేదా ఫోన్ నెం.08812-242463 సంప్రదించవచ్చన్నారు.

మాజీ వార్డు సభ్యులు సత్యం మృతి

మండవల్లి: గ్రామ ప్రముఖులు, మాజీ వార్డ్ మెంబర్ సత్యం అనారోగ్యంతో సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. నెంబరు సత్యం మృతి చెందారన్న వార్త వ్యాపించడంతో మండవల్లి ప్రజలు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనయ్యారు. సమాచారం అందుకున్న పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసం చేరుకుని మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో ఎంతమంది మెంబర్లు మారిన మెంబర్ సత్యం పేరు మరువలేనిది అన్నారు. ఆయన మృతి బాధాకరమని తెలిపారు.

స్థలం కేటాయించాలని వినతి

నూజివీడు టౌన్: నూజివీడులో గౌడ యూత్ సర్కిల్, సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యాన విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఆర్‌డిఒ భవాని శంకరికి వినతిపత్రం అందించారు. పట్టణంలో గౌడ యూత్ సర్కిల్, గౌతు లచ్చన్న విగ్రహ కమిటీ సభ్యుడు పామర్తి రవిబాబు మాట్లాడుతూ గౌడ జాతి అభివృద్ధికి నిరంతరం కృషి పోరాటం చేసిన మహనుభావులు, స్వాతంత్ర సమరయోధులు, కీర్తిశేషులు సర్దార్ గౌతు లచ్చన్న అని కొనియాడారు. గౌడ యూత్ సర్కిల్, సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్‌ఎ

దెందులూరు: దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ పలువురు నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకు రాగా, ప్రజల కష్టాలను, సమస్యలను ఆలకించిన ఎంఎల్‌ఎ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గ్రామసభలు వినియోగించుకోవాలి

భీమడోలు: ఈనెల 23వ తేదీన నిర్వహిస్తున్న గ్రామసభల సేవలను వినియోగించుకోవాలని భీమడోలు ఎంపిడిఒ పద్మావతి దేవి కోరారు. ఈ మేరకు భీమడోలులో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీల వారీగా నిర్వహించే గ్రామ సభల్లో గ్రామస్తులలో గుర్తించిన సమస్యలు, వివిధ కారణాలవల్ల నిలిపివేసిన పనుల వివరాలు తెలియజేయాలని కోరారు.

ఉంగుటూరు: ఈనెల 23న అన్ని పంచాయతీ కార్యాలయాల వద్ద జరగనున్న గ్రామ సభలకు కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాల్సిందిగా ఎంఎల్‌ఎ ధర్మరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి నిధులతో ఏఏ పనులు చేపట్టవచ్చో గ్రామస్తుల భాగస్వామ్యంతోనే పనులను గుర్తించి ఆయా గ్రామ సభల ద్వారా తీర్మానించాల్సి ఉంటున్నారు. దీనిపై ప్రజలంతా చర్చించుకుని ఏకతాటిపై తీర్మానాలు చేసుకోవాలని ఎంఎల్‌ఎ కోరారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

దెందులూరు: రైతుల సమస్యలపట్ల అధికారులు సత్వరమే స్పందించాలని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఉదయం ఎంఎల్‌ఎని పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకురాగా సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అదనపు ఆదాయ వనరులుగా ఎవెన్యూ ప్లాంటేషన్

భీమడోలు: ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు, వనరులను కాపాడటం, గ్రామపంచాయతీలకు అదనపు ఆదాయ వనరులుగా మారతాయని సూర్యారావు గ్రామ సర్పంచి వెజ్జు బాలాజీ నాయుడు అన్నారు. పథకంలో భాగంగా సోమవారం గ్రామంలోని పలు వీధిలో, కాలువ గట్ల వెంబడి వారి పరిరక్షణ కోసం గట్లపై 200 వరకు కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

పర్యాటక శాఖ మంత్రిని కలిసిన గోపిబాబు

చింతలపూడి: సినిమా ఫోటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను టిడిపి సీనియర్ నాయకులు సూరనేని గోపి బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 24వ తేదీన జరిగే శెట్టివారిగూడెం, నమవరం, సీతానగరం రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ఆహ్వానించారు.

ఘనంగా రాఖీ పౌర్ణమి

పోలవరం: శ్రావణ మాసం రాఖీ పౌర్ణమి సందర్భంగా సోమవారం మండలంలో పలుచోట్ల తోడబుట్టిన సోదరులకు చిన్నారులు, మహిళలు, విద్యార్థినులు రక్షాబంధనం కట్టి ఆశీర్వాదాలు పొందారు. తమ సోదరులు ఎప్పటికీ ఆయురారోగ్యాలతో ఉండాలని, తమకు రక్షగా ఉండాలని పూజలు నిర్వహించారు.

పశువులకు టీకాలు వేయించాలి

టి.నరసాపురం: నాలుగు నెలలు పైబడిన పశువుల్నింటికీ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల పశువైద్యాధికారి కె.కోటేశ్వరరావు సోమవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 20 నుంచి సెప్టెంబర్ 18 వరకు జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

ఉపాధి హామీ పనులపై తనిఖీ

నూజివీడు టౌన్: నూజివీడు ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో మండలంలో ఉపాధి హామీ పనులలో భాగంగా సామాజిక తనిఖీ అధికారులు, ఎస్‌ఆర్‌పి సూర్యప్రకాశ్, 15 మంది డిఆర్‌పిలు, పిడి ఎ.రాముకి నివేదిక సమర్పించారు. రెండు రోజులు సాగిన తనిఖీలో రూ.కోటి 80 లక్షల అవకతవకలు జరిగినట్లు గుర్తించారు.

నేరాలు - ఘోరాలు

ఇసుక రవాణా విక్రేతలు అరెస్టు

ముసునూరు: అనుమతి లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ యజమానిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి.వాసు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బలివే తమ్మిలేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్‌ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తుండగా, గోపవరం గ్రామం నాగిరెడ్డిపురం సెంటర్ వద్ద పట్టుకొని సదరు ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకుని, పోలీస్ స్టేషన్ ప్యాడుకు తరలించి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తాగునీరందించండి మహాప్రభో!

ఆరేళ్లుగా ఇబ్బందిపడుతున్న గ్రామస్తులు

నిరుపయోగంగా ఉన్న రక్షిత మంచినీటి వాటర్ ట్యాంక్

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - చింతలపూడి

గత ఆరు సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఆ గ్రామస్తులు విలవిల్లాడుతున్నారు. తమ సమస్యను పరిష్కరించమని అధికారులకు ఎన్నిసార్లు మొత్తుకున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఏళ్లతరబడి సమస్య పరిష్కారానికై వారు ఎదురుచూస్తున్నారు..




చెరువులో సేదతీరుతున్న పశువులు

చింతలపూడి మండలం ఆముదాల చిలక గ్రామంలో గత 6 సంవత్సరాలుగా తాగునీటి కొరత ఉందని చెబుతున్నా అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి కోసం మల్లాయగూడెం వద్ద ఉన్న బావి వద్దకు వచ్చి నీరు తీసుకెళ్తున్నామని తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. వరదల వల్ల బావిచుట్టు చుట్టూ ఉన్న చెరువులో వరద నీరు చేరి నీరు కలుషితం అవుతున్నాయని, పశువులు కూడా దాంట్లోనే ఉంటున్నాయని, దీనివల్ల గ్రామస్తులు అనారోగ్యం పాలవుతున్నట్టు వాపోతున్నారు. తమకు వస్తున్న బోరునీరు ఉప్పునీరుగా వస్తుందని, అవి తాగడానికి పనిచేయడం లేదని, మంచినీటి కోసం నానా అవస్థలు పడుతున్నామని అధికారులు పట్టించుకోవాలని వేడు కుంటున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తాగడానికి మంచినీరు ఇవ్వమని అధికారులను, ఉన్నతాధికారులను వేడుకుంటున్నా ఫలితం లేకుండా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బావిపైన ఏమి లేకపోవటంతో దుమ్ము, ధూళీ చేరి నీరు కలుషితమవుతున్నాయని, ఐనా అవే నీరు తాగాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నిరుపయోగంగా ఉన్న మంచినీటి వాటర్ ట్యాంక్



బురదమయమైన బావిలో నీరు

నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్

గత టిడిపి ప్రభుత్వ హయాంలో కట్టిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. లక్షలు పెట్టి కట్టిన తాగునీటి వాటర్ ట్యాంకర్ ప్రజలకు ఉపయోగపడకుండా నిరుపయోగంగా మారింది. వాటర్ ట్యాంకర్ ఎందుకు కట్టారో? ఎందుకు ఉపయోగించడం లేదో ఎవరికీ అర్థం కాని పరిస్థితి. లక్షలు పెట్టి కట్టిన వాటర్ ట్యాంకర్ ప్రజలకు వినియోగించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇప్పటికైనా గ్రామస్తుల బాధను అర్థం చేసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు

వెంకటేశ్వరావు, ఆముదాలచిలక

గత ఆరు సంవత్సరాలుగా తాగునీటి సమస్య ఉందని చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నాం.

వాటర్ ట్యాంక్‌ను అందుబాటులోకి తేవాలి

రమాదేవి, ఆముదాలచిలక

మాకు తాగునీటి సమస్య ఉంది. చెరువులో నీళ్లు తాగుతున్నాం. వాటర్ ట్యాంక్ కట్టారు కాని మాకు ఉపయోగం లేదు.

సిఐగా వెంకటేశ్వరావు బాధ్యతలు

జీలుగుమిల్లి: జీలుగుమిల్లి సిఐగా బి.వెంకటేశ్వరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా మచిలీపట్నం నుంచి జీలుగుమిల్లి సర్కిల్‌కు బదిలీగా వచ్చినట్లు తెలిపారు.

ఎరువుల కొరత నివారించాలి

ఏలూరు అర్బన్: ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలని, యూరియా, డిఎపి కొరత నివారించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం అన్నేభవనంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించడం దారుణమని విమర్శించారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి

బుట్టాయగూడెం: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకి భూమికి భూమి సేకరణలో భాగంగా జీలుగుమిల్లి, బుట్టాయగూడెం మండలాల్లో అనేక అక్రమాలు జరిగాయని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ పత్రికాప్రకటన ద్వారా తెలియజేశారు. షాన్ మోహన్ ఐటిడిఎ పిఒ హరిరేంద్రనాథ్ ప్రసాద్ కాలంలోని గ్రామసభల్లో గిరిజనులు సాగులో ఉన్న ఎల్‌టిఆర్, 1/70 చట్ట భూములను కూడా రికార్డులు తారుమారు చేసి గిరిజనేతరుల పేరుతో ఆర్ అండ్ ఆర్‌లో కొనుగోలు చేసి ఉన్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపడితే వాస్తవాలు బయటకు వస్తాయని వారన్నారు. ఆర్‌అండ్‌ఆర్ భూసేకరణలోని గిరిజనులు సాగులో ఉన్న భూములను కూడా గిరిజనేతరుల పేర్లతో నమోదు చేయించుకుని పెద్దఎత్తున అవినీతి జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రారంభమైన స్కూల్ కాంప్లెక్స్

ముసునూరు: నియోజకవర్గంలోని వ్యాయామ ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ ఎస్‌ఆర్‌ఆర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని వల్లభనేని పద్మ ప్రారంభించారు. నియోజకవర్గ కో ఆర్డినేటర్ రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించగా, పద్మ మాట్లాడుతూ ఒక వ్యక్తి మరొక వ్యక్తి ఆలోచనలు పంచుకోవడం, ప్రతివ్యక్తి ఆటలు ఆడాలని కోరారు. ఆటలు ఆడటం వల్ల మానసిక వికాసం కలుగుతుందని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు సుకుమార్, లక్ష్మి, అన్నామణి, వనజ, సుగుణరావు, హర్ష, నాగరాజు, స్వప్న, సతీష్ పాల్గొన్నారు.

అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

ఏలూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం జిల్లా స్థాయిలో గురుపూజోత్సవం సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించవలసిందిగా పాఠశాల సంచాలకులు ఆదేశాలు ఇచ్చారని, సదరు గురుపూజోత్సవం రోజున జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు వారి దరఖాస్తులను సంబంధిత తనిఖీ అధికారుల ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి, ఏలూరు వారి కార్యాలయంలో ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు సమర్పించవలసిందిగా కోరారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం : మేయర్

ఏలూరు సిటీ: మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ప్రశంసించారు. చిరంజీవి అభిమానుల కోరిక మేరకు సోమవారం పౌర్ణమి రోజున పవర్ పేట శివాలయంలో అభిషేక కార్యక్రమాలు నిర్వహించి ప్రసాద వితరణ చేయించామన్నారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్, ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు వారం రోజులపాటు పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. అనంతరం చిరంజీవికి మేయర్ దంపతులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

'ఆదివాసీలకు అందని ఐటిడిఎ సేవలు'

బుట్టాయగూడెం: కెఆర్ పురం ఐటిడిఎ సేవలు ఆదివాసీలకు అదని ద్రాక్షగానే ఉంటున్నాయని ఆదివాసీ సంక్షేమపరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బుట్టాయగూడెంలో జరిగిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పాల్గొని మాట్లాడుతూ ఐటిడిఎలో కనీసం 6 నెలలు నుంచి సంవత్సరం వరకు కూడా ఒక్క పిఒని ఉంచడం లేదని, దీని మూలాన ఆదివాసీల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం పిఒలను విహార యాత్రలకు పంపిస్తున్నట్లు ఉందని, పిఒలు ఆలా వస్తున్నారు, ఇలా బదిలీ అవుతున్నారని విమర్శించారు. ఏజెన్సీలో అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజం కృష్ణరాజు, డివిజన్ నాయకులు పూసం శ్రీను, తెల్లం సూరిబాబు, తామ విష్ణు, నూపా ముత్యాలరావు పాల్గొన్నారు.

పట్టాలు మంజూరు చేయాలని వినతి

ఆగిరిపల్లి: గత 20ఏళ్లుగా తోటపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో దళితులు సాగుచేసుకొంటున్న భూ ములను కొందరు దళారులు కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని, దళితులు సాగు చేసుకొంటున్న భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయకార్మిక సంఘ మండల కార్యదర్శి సత్తు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధికి సోమవారం నాడు నెక్కలం, గొల్లగూడెం వద్ద భూములను సాగుచేసుకొంటున్న దళితులతో కలిసి ఆయన మంత్రికి వినతిపత్రం అందజేశారు. నాయకులు జె.నాగేశ్వరరావు, బి.రామమోహనరావు, డి.కుమారి, పి.పాప, జె.నాగేంద్రమ్మ, ఎం.కుమారి పాల్గొన్నారు.

వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం : ఎస్‌పి

ఏలూరు స్పోర్ట్స్: మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని, సమాజంలో వింత పోకడలకు తావులేదని మహిళల రక్షణే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు. ఏలూరు నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రతి సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఈ సోమవారం కూడా నిర్వహించారు. జిల్లా ఎస్‌పి నేరుగా పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. దాదాపు 41 ఫిర్యాదులను స్వీకరించామని తెలిపారు.

నేటి నుంచి ఇంటింటా ఓటర్ల పరిశీలన

ఉంగుటూరు: ఈనెల 20 నుంచి అక్టోబరు 18వ వరకూ ఇంటింటా ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించనున్నామని ఉంగుటూరు నియోజకవర్గ ఓటు నమోదు సహాయ అధికారి, ఉంగుటూరు తహశీల్దారు పొట్టూరి సతీష్ సోమవారం ప్రకటనలో వెల్లడించారు. 25.04.2024 నాటి ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఇంటింటికి బిఎల్‌ఒలు వచ్చినప్పుడు తెలియజేయా లని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

మార్క్ లిస్టు పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, కాళ్ళ మండలం, కోలనపల్లి గ్రామం, డోర్‌నెం.1-168 కి చెందిన వేగేశ్న రామసుధ D/o.నారాయణరాజు అను నాయొక్క ఒరిజినల్ మార్క్ లిస్ట్ పోయినది. మార్క్‌లిస్ట్ నెం.PC/10/0078745/9 Roll No.0178962, ZPH High స్కూల్ కాళ్ళ. ది.14-08-2024 తేదీన నా స్వగ్రామం కోలనపల్లి నుండి కాళ్ళ జిరాక్స్ సెంటర్‌కు మార్క్‌లిస్ట్ జిరాక్స్ తీయించు నిమిత్తం నా మోటారు సైకిల్‌పై తీసుకొని వెళు చుండగా దారి మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

వేగేశ్న రామసుధ, D/o.నారాయణరాజు,
కోలనపల్లి, కాళ్ళమండలం, ప.గో.జిల్లా.
సెల్: 8919943552

IN THE COURT OF THE HON'BLE VIIth ADDL. DISTRICT JUDGE : ELURU
E.P.No.02/2021
O.S.No.177/2014

Between:
Sri Davuluri Hanumantha Rao ...DHR/Plaintiff
And
Smt.Gadde Venkata Lakshmi ...JDR/Defendant

పై నంబరు E.P లో JDR అయిన Smt.Gadde Venkata Lakshmi, W/o.Dharma Rao, R/o.D.No.4-58, Thimmapuram Village, D.Tirumala Mandal, W.G.Dist., అను వారికి నోటీసుల అమలు కొరకు ది.**23-8-2024** వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు పైకోర్టు వారి ఎదుట ఉ.10.30 గంులకు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గానీ వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరు **E.Srinivasa Babu**
తేది.10.08.2024 Advocate, Eluru.

ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పాలకొల్లు
O.S.No.70/2023

బిట్వీన్ :
అంజూరి వెంకట దుర్గ & అనదర్స్ ...వాద్దు
&
వెంపటాపు వరలక్ష్మి & అనదర్స్ ...ప్రతివాద్దు

1వ ప్రతివాది వెంపటాపు వరలక్ష్మి, W/o.శ్రీనివాసరావు, గగ్గిపర్రు విలేజ్ యలమంచిలి మండలం, ప.గో.జిల్లా., పై నెంబరు దావాలోని సమన్లు మీకు అమలు జరుపు నిమిత్తము ఎన్నిపర్యాయములు కోర్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు దావాలోని సమన్లు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా అమలు చేయటం అయినది కాబట్టి మీరు ది.2-9-2024 సంIIరం తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం.10.30 నిIIలకు స్వయంగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క వాదనను దాఖలు చేసుకోవలెను. లేని యెడల మీ పరోక్షములో తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

పాలకొల్లు **బీరా నరసింహమూర్తి**
తేది.19-8-24 వాది తరుపు అడ్వకేట్.

ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి తాడేపల్లిగూడెం వారి కోర్టులో
I.P.No.7/2023

బిట్వీన్ :
గంద్రోజు మణి అయ్యప్ప ...పిటీషనర్
మరియు
1.దూబా రాజమ్మ, 2.చీర్ల దీపిక, 3.అఫీషియల్ రిసీవర్, ఏలూరు. ...రెస్పాండెంట్స్

మొదటి రెస్పాండెంట్ :
దూబా రాజమ్మ, భర్త ఆదినారాయణ, హిందూ, స్త్రీ, వయస్సు 50 సంIIలు, డోరునెం.11-21-3/2, సత్యన్నారాయణపేట, తాడేపల్లిగూడెం-534102, ప.గో.జిల్లా.

పై నంబరు గ్రంథమునందు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్ననూ సదరు నోటీసు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొన కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు పై గ్రంథములో **ది.27-8-2024** వాయిదా తేది అయి ఉన్నది. కావున సదరు వాయిదాకు మీరు గాని, మీ తరపున న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట ది.27-8-2024వ తేద ఉదయం గం.10.30 నిIIలకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలియ జేసుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

మేడిది చిన్నకృష్ణమాచార్యులు
న్యాయవాది, తాడేపల్లిగూడెం
సెల్: 7036076151

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 153/2018

బిట్వీన్:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, పాలకొల్లు **-వాది**
అండ్
వేముల దుర్గామలేశ్వరి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల దుర్గామలేశ్వరి, W/o. చంద్రశేఖర్, డోర్ నెం. 2-152, గంటాలమ్మగుడివద్ద, పూలపల్లి, పాలకొల్లు మండలం, పIIగోIIజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పాలకొల్లు బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 23-08-2024 సంIIరం తేదీన ఉదయం గంII 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పIIగోIIజిల్లా
తేది: 19-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 127/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసనం **-వాది**
అండ్
వేముల నాగలక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల నాగలక్ష్మి, W/o. వెంకటరత్నంగాంధి, డోర్ నెం. 4-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, పIIగోIIజిల్లా.

D-2: వేముల వెంకటరత్నంగాంధి, S/o. మోహన్‌రావు, డోర్ నెం. 4-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, పIIగోIIజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 22-08-2024 సంIIరం తేదీన ఉదయం గంII 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పIIగోIIజిల్లా
తేది: 19-08-2024 ఫోన్: 08814-274628

CHANGEOFNAME

I **DILIP DAS,** S/o. BUDDE DHANALAKSHMI, Previously Called ''**BUDDE DILIP**'' (Old Name) Resident of D.No.4-64, Azaraiapeta, Nuzvid, Eluru Dist, AndhraPradesh, Pin.521201. Now Changed my name from ''**BUDDE DILIP**'' TO ''**DILIP DAS**'' (New Name) Today onwards use my New name of or all Further Transactions.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 124/2020

బిట్వీన్:
స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసనం **-వాది**
అండ్
వేముల హిమబిందు అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: వేముల హిమబిందు, W/o. ప్రసాద్, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, పIIగోIIజిల్లా.

D-2: వేముల ప్రసాద్, S/o. వెంకటరత్నం, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, పIIగోIIజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసనం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 22-08-2024 సంIIరం తేదీన ఉదయం గంII 10.30 నిIIలకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పIIగోIIజిల్లా
తేది: 19-08-2024 ఫోన్: 08814-274628

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) TANUKU
I.P.No.25/2024

Between:
1.Chittala Venkata Durgarao
2.Chittala Ramadevi ...Petitioners
And
Smt. Yatam Lakshmi and others ...Respondents

పిటీషనర్స్ తరపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. యాతం లక్ష్మి, భర్త నాగేశ్వరరావు, 55 సంIIలు బిజినెస్, డోరు నెం 14-167. అద్దగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R1)
2. గాజుల శ్రీనివాసరావు, తండ్రి సత్యనారాయణ, 50 సంIIలు, డోరునెం.12-41, తెనుకుల వారి కళ్ళెం, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R2)
3. తోట అయ్యప్ప, తండ్రి వెంకట్రావు, 45 సంIIలు, డోరు నెం. 8-152/2. శివాలయం స్ట్రీట్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R3)
4. అద్దగర్ల మహాలక్ష్మి, భర్త సత్తిబాబు, 45 సంIIలు, డోరునెం.14-162/2, అద్దగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R4).
5. తనాల శ్యామల భర్త వెంకట పెద్దిరాజు, 52 సంIIలు డోరు నెం. 14-174, అద్దగర్ల వారి వీధి. అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R5).
6. గుమ్మళ్ళ వీరవాణి, భర్త రామకృష్ణ, 35 సంIIలు, డోరు నెం. 17-60, ఎల్ బి ప్రసాద్, ఐ హాస్పటల్ స్ట్రీట్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R6).
7. మేడపాటి నరేంద్రరెడ్డి తండ్రి నాట్ నౌన్, 45 సంIIలు డోరు నెం.8-10, అభిరుచి రెస్టారెంట్ స్ట్రీట్, తన్మయి క్లాత్ షోరూమ్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R7).
8. కర్రి రామకృష్ణారెడ్డి తండ్రి. నాట్‌నౌన్, 42. సంIIలు, డోరునెం.15-36, మల్లిపూడి గ్రామం, పెనుమంట్ర మండలం, ప.గో.జిల్లా (R8).
9. గుమ్మడి అరుణశ్రీ, భర్త ఆంజనేయులు, 45 సంIIలు, డోరు నెం.2-90, వరిఘేడు గ్రామం. అత్తిలి మండలం, ప.గో.జిల్లా (R9).
10. మిద్దే విజయ నిర్మల, భర్త రాంబాబు, 40 సంIIలు, డోరు నెం.14-101, గౌడవీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R10).
11. దొడ్డా సోమసుందరరావు, తండ్రి సత్యనారాయణ. 55 సంIIలు డోరునెం.10-8రు. శివాలయం దగ్గర, చింతలమోరి గ్రామం, మల్కిపురం మండలం, తూ.గో.జిల్లా (R11).
12. కోటిపల్లి దానమ్మ, భర్త తాతయ్య, స్త్రీ 50 సంIIలు, డోరునెం.3-83, ఊరదాళ్ళపాలెం గ్రామం, అత్తిలి మండలం, ప.గో.జిల్లా. (R12).
13. షేక్ నజీరుద్దీన్ తండ్రి నాట్‌నౌన్, పురుషుడు, 62 సంIIలు, డోరునెం.4-178, అద్దగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R13).
14. దొంగా లక్ష్మి దుర్గ, భర్త ధర్మారావు, స్త్రీ. 35 సంIIలు డోరు.నెం.3-62. రామాలయం వీధి, కంచుమర్రు గ్రామం, అత్తిలి మండలం, ప.గో.జిల్లా (R14).
15. సత్తి చంద్రవేణి, భర్త ఎస్.పి.రెడ్డి, స్త్రీ. 54 సంIIలు, డోరు.నెం.5-4/1, హైస్కూల్ రోడ్ ఎదురుగా, ఆరవల్లి గ్రామం, అత్తిలి మండలం, ప.గో.జిల్లా (R15).
16. చిట్టాల నాగమణి, భర్త యుగంధర్, స్త్రీ, డోరు నెం.14-169, అద్దగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R16).
17. ఆకుల సత్యనారాయణ, తండ్రి నరసింహారావు, పురుషుడు 54 సంIIలు, డోరునెం.15-75, అందే సత్యనారాయణ అపార్ట్‌మెంట్, తాడేపల్లిగూడెం రోడ్, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R17).
18. చిట్టాల సాయి సుభాషిణి, భర్త జయకృష్ణ స్త్రీ. 21 సంIIలు, డోరు.నెం.14-170, అద్దగర్ల వారి వీధి, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R18).
19. చిట్టాల పార్వతి. భర్త పద్మారావు, స్త్రీ. 55 సంIIలు, డోరు నెం. 3-60, రాజీవ్ గాంధీ బొమ్మ, దగ్గర, తణుకు రోడ్, కె.ఎస్ గట్టు గ్రామం, అత్తిలి మండలం ప.గోజిల్లా (R19)
20. చిక్కాల వీర విమల భర్త వీర నాగ వెంకట దుర్గాప్రసాద్, స్త్రీ. 24 సంIIలు, డోరు నెం.2-202, రావివారి వీధి, అంతర్వేది గ్రామం, సఖినేటిపల్లి మండలం, కోనసీమ జిల్లా (R20)
21. దాయం మహాలక్ష్మి భర్త రామారావు స్త్రీ. డోరు.నెం.5-61, కానూరు గ్రామం, పెదవలి మండలం, తూ.గో.జిల్లా. (R21)
22. ఆకుల వెంకటరమణ, తండ్రి సత్యనారాయణ, పురుషుడు, 40 సంIIలు, డోరు.నెం.15-75. గిఫ్ట్ షాపు, ఆకుల కాంప్లెక్స్, టిడిపి ఆఫీస్ ప్రక్కన, అత్తిలి (విలేజ్ & మండలం) ప.గో జిల్లా, (R22).
23. పోడూరి రామ లక్ష్మణ ప్రసాద్, తండ్రి లక్ష్మణరావు, పురుషుడు, 35 సంIIలు, డోరు.నెం.11-64/2, రామాలయం దగ్గర, ఇరగవరం గ్రామం, ఇరగవరం మండలం, ప.గో.జిల్లా. (R23).
24. అఫీషియల్ రిసీవర్, ఏలూరు, ఏలూరు జిల్లా (ప.గో.జిల్లా) (R24).

యా నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరు గ్రంథములోని పిటీషనర్స్ పిటీషన్ దాఖలా రెస్పాండెంట్స్‌పై ఇన్సాల్వెంట్స్‌గా డిక్లేర్ చేయమని డెటర్ ఐ.పి. శ్రీకోర్టు వారి ఎదుట పై నెంబరు వ్యాజ్యము దాఖలు చేసియున్నారు అందుపై ఎట్టి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల **ది.30-08-2024వ** తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా గానీ తెలియ పర్చగలరు. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// By Order//
తణుకు **కొయ్యల విజయ్ కుమార్**
తేది. 18-8-24 **అంగజాల అజయ్‌కుమార్**
న్యాయవాదులు, తణుకు.
సెల్.9618421331, 8498921331

www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 20 ఆగస్టు 2024
5
ఏలూరు



ఏపి సార్వత్రిక విద్యాపీఠం అడ్మిషన్లు ప్రారంభం : కలెక్టర్

ఏలూరు: ఏపి సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్యా విధానం ద్వారా అందిస్తున్న పదో తరగతి, ఇంటర్ కోర్సులను కొనసాగించేందుకు అడ్మిషన్లు ప్రారంభించిందని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రత్యేక దూర విద్యావిధానం ద్వారా చదువు మళ్లీ కొనసాగించి బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవాలని సూచించారు. ఇంటర్‌నెట్, ఎపి ఆన్‌లైన్, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రవేశం పొందే అవకాశం ఉందన్నారు. పదో తరగతికి 14 సంవత్సరాలు నిండి చదవగలిగి, రాయగలిగిన పరిజ్ఞానం కలవారు అందరూ అర్హులేనన్నారు. 15 సంవత్సరాలు నిండి పదో తరగతి పూర్తయిన వారంతా ఇంటర్ కోర్సు చదువుకునే అవకాశం ఈ విధానం ద్వారా కల్పించారన్నారు. ఇతర వివరాలకు డిఇఒ, డివైఇఒ, ఆర్‌జెడి, ఎంఇఒ, లేదా సమీపంలోని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, హైస్కూల్ హెచ్‌ఎంను సంప్రదించాలని సూచించారు.

ఉక్కపోత.. జ్వరాలు..!

- వేసవిని తలపిస్తున్న ఎండలు
- వాతావరణ మార్పులతో జ్వరాల విజృంభణ
- డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో జనం అవస్థలు
- ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీతో ప్రజలు విలవిల
- డెంగీ పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ దోపిడీ


ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు

ప్రజాశక్తి – ఏలూరు ప్రతినిధి

ఒకవైపు ఉక్కపోత, మరోవైపు జ్వరాలతో రెండు జిల్లాల ప్రజలు విలవిల్లాడుతున్నారు. వేసవిని తలపిస్తున్న ఎండలు, అంతకు మించి ఉక్కపోతతో జనం అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉదయం 11 గంటలకే బయట తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఇళ్లలో ఉన్నా వేడికి తట్టుకోలేని పరిస్థితి ఉంది. ఫ్యాన్ గాలి సైతం వేడిగా ఉండటంతో జనం అల్లాడిపోతున్నారు. ఏసి, కూలర్ సదుపాయం ఉన్నవారు గంటల తరబడి అక్కడే సేద తీరుతున్నారు. వాతావరణంలో మార్పులతో జిల్లాలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో జనం విలవిల్లాడుతున్నారు. ప్రతి ఇంట్లోనూ ఒకరిద్దరు జ్వర పీడితులుగా ఉన్నారు. ఆసుపత్రులన్నీ జ్వర బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఏలూరు జిల్లావ్యాప్తంగా 157 డెంగీ కేసులు నమోదవ్వగా అత్యధికంగా జులై, ఆగస్టు నెలలోనే ఉన్నాయి. ఏలూరు పట్టణంలో 17 వరకూ డెంగీ కేసులు నమోదయ్యాయి. మలేరియా జ్వరాలు ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ 56 కేసులు నమోదయ్యాయి. టైఫాయిడ్ జ్వరాలైతే 1600కుపైగా నమోదైనట్లు లెక్కలు చెబుతున్నాయి. గడిచిన రెండు నెలల్లోనే జ్వరాల విజృంభణ ఎక్కువగా ఉంది. వాతావరణంలో నెలకొన్న పరిస్థితులు జ్వరాల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రికి రోజువారీగా జ్వరాలతో వచ్చే రోగులు 50 మంది వరకూ ఉండగా ప్రస్తుతం 200 మందికిపైగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రయివేటు ఆసుపత్రుల్లోనూ జ్వర బాధితుల సంఖ్య రోజుకు 50 మంది వరకూ ఉంటున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లోనూ, ఆర్‌ఎంపిల వద్ద సైతం జ్వర బాధితులు బారులు తీరుతున్న పరిస్థితి ఉంది.

ప్రయివేటు ఆసుపత్రుల దోపిడీతో జనం విలవిల

జ్వర బాధితుల వద్ద ప్రయివేటు ఆసుపత్రులు భారీగా దోచేస్తున్న పరిస్థితి ఉంది. నిబంధనల ప్రకారం ఏలూరు జిల్లాలో డెంగీ నిర్ధారణకు ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రభుత్వాసుపత్రుల్లో మాత్రం నిర్ధారణ పరీక్షలు ఉన్నాయి. అయితే ప్రయివేటు ల్యాబ్‌ల్లో పరీక్షలు చేసి డెంగీ ఉన్నట్లు చెప్పి రోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇదే అదునుగా పెద్దఎత్తున జేబులు గుల్ల చేస్తున్నారు. సాధారణ జ్వరానికి సైతం టెస్టులు, మందులు పేరుతో కనీసంగా రూ.ఐదు వేలు గుంజుతున్నారు. డెంగీ అంటూ భయపెట్టి రూ.30 వేల నుంచి రూ.40 వేలు వరకూ పిండేస్తున్నారు. దీంతో సామాన్య ప్రజానీకం అప్పు తెచ్చి ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తున్నారు. జ్వరాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా నలిగిపోతోంది. వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆర్‌ఎంపి, పిఎంపిలకు హెచ్చరికలు జారీ చేయడం తప్ప ప్రయివేటు ఆసుపత్రుల్లో దోపిడీపై మాత్రం నోరు విప్పడం లేదు. డెంగీ జ్వరాలపై సరైన అవగాహన కార్యక్రమాలు చేపట్టకపోవడం కారణంగానే రోగులను ప్రయివేటు ఆసుపత్రులు మోసగిస్తున్నాయనే చర్చ సాగుతోంది. డెంగీ పరీక్షలపై జనాలకు అవగాహన కల్పించాల్సిన పరిస్థితి ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వాసుపత్రుల్లోనూ వైద్య సదుపాయాలు మరింత పెంచాలని అంతా కోరుతున్నారు. అంతేకాకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి జ్వరాలపై డ్రైవ్ నిర్వహిస్తేనే ప్రజలకు మేలు జరిగే అవకాశం ఉంది.

పది నిమిషాల్లో అర్జీ పరిష్కారం

విభిన్న ప్రతిభావంతునికి డయాస్పె ప్లేయర్ అందించిన కలెక్టర్ వెట్రిసెల్వి


డయాస్పె ప్లేయర్ అందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి – ఏలూరు

'నేను ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాను. విభిన్న ప్రతిభావంతుడినైన నా విద్యాభ్యాసానికి డయాస్పె ప్లేయర్ చాలా అవసరం. మీరు ఆ పరికరం నాకు సమకూర్చాలని కోరుకుంటున్నాను' ఇది ఏలూరు కంద్రికగూడెంకి చెందిన కందుల విలన్ శ్యామ్ (17) సోమవారం ఉదయం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్విని కలిసి అందించిన అర్జీ. అర్జీ అందించామూ సంబంధిత అధికారులకు అర్జీ పంపిస్తామని, లేదా సదరు అధికారులకు కలెక్టర్ ఆదేశిస్తారని భావించాడు. అయితే ఆ అర్జీ స్వీకరించిన కలెక్టర్ వెట్రిసెల్వి స్పందన మరోలా ఉంది. అర్జీదారుడిని అక్కడే కొద్దిసేపు వేచిఉండమని చెప్పారు. ఆపై విభిన్నప్రతిభావంతుల శాఖ అధికారులతో మాట్లాడి డయాస్పె ప్లేయర్ వెంటనే రప్పించారు. పది నిమిషాల్లో ఆ ప్లేయర్‌ను శ్యామ్‌కు అందజేసి బాగా చదువుకోవాలని ప్రోత్సహించారు. అడిగిన వెంటనే నిమిషాల వ్యవధిలో ప్లేయర్ అందించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వికి శ్యామ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు కూడా కలెక్టర్ స్పందనపై అచ్చెరువొందారు. ఆపై కలెక్టరకు అభినందనలు తెలిపారు. ఇంతకూ ఈ డయాస్పె ప్లేయర్ అంటే ఏమిటని అనుకుంటున్నారా.. 'క్లాస్‌రూములో బోర్డుపై చెప్పిన విషయాన్ని రికార్డు చేసుకుని ఇంటి దగ్గర వాటిని తిరిగి వినేందుకు ఈ డయాస్పె ప్లేయర్ ఉపయోగపడుతుంది.'

అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్

ప్రజాశక్తి – ఏలూరు

'మీకోసం'లో (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) అందిన అర్జీలను నాణ్యతతోపాటు నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు, ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఒ డి.పుష్పమణి, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.ముక్కంటి, కె.భాస్కర్ పాల్గొన్నారు. 184 అర్జీలు మీకోసంలో నమోదయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్జీల పరిష్కార రేటును పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందిందీ.. లేనిదీ పరిశీలించాలన్నారు. అర్జీలు పెండింగ్, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీల పరిష్కార తీరు ఉండాలన్నారు. వార్షిక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి హౌస్ టూ హౌస్ పరిశీలనను బిఎల్ఒలు చేపట్టాలని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. ఓటర్ల నమోదుకు సంబంధిత 6, 7, 8 దరఖాస్తుల పెండింగ్ ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. విష జ్వరాలపై అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విష జ్వరాలు, డెంగీ వంటి వాటిపై మైక్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న గిరిజనులకు పట్టాలివ్వాలి

భూస్వాములకు ప్రొటెక్షన్ ఆర్డర్ చట్టవిరుద్ధం
దాన్ని తక్షణమే రద్దు చేయాలి
సిపిఎం ధర్నాలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి



ధర్నాలో నినదిస్తున్న నేతలు, గిరిజనులు

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

బుట్టాయిగూడెం మండలం చేనువారిగూడెం గ్రామ పంచాయతీ శివార్లలో మర్లగూడెం రెవెన్యూ భూముల్లో 25 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలివ్వకపోగా భూస్వాములకు అండగా రెవెన్యూ అధికారులు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇవ్వడం చట్టవిరుద్ధమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు టి.రామకృష్ణ అధ్యక్షత వహించగా రవి మాట్లాడారు. గత ఆర్‌డిఒ ఝాన్సీరాణి వైఖరిని ఖండించారు. గిరిజనులు సాగు చేసుకుంటున్న ఎల్‌టిఆర్ భూముల్లో జంగారెడ్డిగూడెం, మైసన్నగూడెం, శ్రీనివాసపురం భూస్వాములకు ప్రొటెక్షన్ ఆర్డర్లు ఇవ్వడం దుర్మార్గమని విమర్శించారు. 1/70 చట్టం, ఎల్‌టిఆర్ భూములకు చట్టవిరుద్ధంగా ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్లను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.జీవరత్నం, నేతలు మనకు వెంకటేశ్వరరావు, కోసం పుల్లయ్య దేవి, అందుగుల ప్రభాకరరావు, జి.సూర్య కిరణ్ తదితరులు, గిరిజనులు పాల్గొన్నారు.

అశీలు పేరిట దోపిడీపై చర్యలు తీసుకోవాలి

ఆర్‌డిఒకు డివైఎఫ్ఐ వినతి


ఆర్‌డిఒకు వినతి అందిస్తున్న నేత

ప్రజాశక్తి – జంగారెడ్డిగూడెం

పట్టణ పరిధిలో అశీలు వసూలు పేరిట సాగుతున్న దోపిడీని అరికట్టి, సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ కోరారు. ఈ మేరకు సోమవారం జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ అద్దయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సూర్యకిరణ్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా అశీలు వసూలు చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు పట్టణ పరిధిలోని చిరు వ్యాపారస్తులు రోడ్డు పక్కనే చేపలమ్ముకునే మత్స్యకారులు, లారీ, మినీ వ్యాన్, ట్రక్కు ఆటో సంబంధిత వాహనదారుల నుంచి అధిక అశీలు వసూలు చేయడమే కాకుండా చట్టవిరుద్ధంగా రకరకాల రశీదులు ఇవ్వడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ అశీలు వెనుక తతంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా అశీలు వసూలు చేస్తున్న కాంట్రాక్టర్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పట్టణాభివృద్ధికి సంబంధించిన వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద కోరినా సరైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాల్టీలో ఈ వ్యవహారాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూర్యకిరణ్ డిమాండ్ చేశారు.

ఫ్రీహోల్డ్ భూములపై విచారణ జరిపించాలి: సిపిఎం

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్

ఫ్రీ హోల్డ్ భూములపై విచారణ జరిపించాలని, అర్హులైన దళితులు, పేదలకు ఆ భూములపై హక్కు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సెప్టెంబర్ మొదటివారంలో రాష్ట్రవ్యాప్తంగా 'మీ భూమి–మీ హక్కు' పేరుతో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభల్లో ఫ్రీ హోల్డ్ భూములపై విచారణ జరిపించాలని, అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని అర్హులైన దళితులు, పేదలకు ఆ భూములు పంచి హక్కు కల్పించాలని కోరారు. కొత్తగా ఏర్పడిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భూసమస్యలకు చెందిన అర్జీలు రావడం చూస్తుంటే రాష్ట్రంలో భూముల విషయంలో ఎంత అన్యాయం, అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్, ఇనామ్ భూముల విషయంలో అక్రమాలు పెద్దఎత్తున జరిగినట్లు ప్రభుత్వం గుర్తించిందని, చాలా చోట్ల డి-పట్టాలను కూడా గిఫ్ట్ ఇచ్చినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు.

జిల్లాలో అసైన్డ్ ల్యాండ్ 75,407 ఎకరాలు ఉండగా నిషేధిత జాబితా నుండి తొలగించిన భూమి 17,230 ఎకరాలుగా ఉందని లెక్కలు చెబుతున్నాయని, ప్రభుత్వం ఈ లెక్కల వివరాలను బయట పెట్టాలని, ఏపి భూములు ఎవరెవరి పేరుతో ఉన్నాయో, గత ప్రభుత్వం ఎవరికి కట్టబెట్టిందనే వివరాలు సెప్టెంబర్‌లో జరిగే రెవెన్యూ గ్రామసభల్లో బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 'మీ భూమి – మీ హక్కు' పేరుతో ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, అవినీతి, భూదందా వివరాలు బయట పెట్టాలని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అర్హులైన దళితులు, పేదలకు పంచాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో ఉన్న వేలాది ఎకరాల అసైన్డ్, సీలింగ్ భూములు పేదలకు పంచాలని కోరారు. గత ప్రభుత్వ అసైన్డ్ చట్ట సవరణను ఈ ప్రభుత్వం సమర్ధించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

వలస బాధిత కుటుంబానికి అండగా కలెక్టర్

స్వగ్రామం చేర్చేందుకు చర్యలు

ఏలూరు: వాచ్‌మెన్ ఉద్యోగం కోసం సుధీర్ ప్రాంతం నుంచి ఏలూరు రైల్వేస్టేషన్‌కు వచ్చి సంబంధిత వ్యక్తుల ఆచూకీ తెలియకపోవడంతో ఒక కుటుంబం నిరాశ్రయులుగా మిగిలింది. గత నాలుగు రోజులుగా ఏలూరు రైల్వేస్టేషన్‌లో నిరాశ్రయులుగా ఉన్న ఆ కుటుంబం సోమవారం ప్రజా పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమానికి వచ్చి తమ గోడుని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికు విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఆ కుటుంబ పెద్ద కర్రేగొర్ల నాగేశ్వరరావు చెప్పిన సమస్యను విని వాచ్‌మెన్ ఉద్యోగం కోసం ఒక వ్యక్తి చెప్పిన మాట విని విశాఖపట్నం జిల్లా గంపరాయి నుంచి ఏలూరు తన కుటుంబం వచ్చిందని, తీరా ఏలూరు రైల్వే స్టేషన్‌కు వచ్చాక తమను రమ్మన్న సదరు వ్యక్తి ఆచూకీ లేకపోవడంతో గత నాలుగు రోజులుగా దిక్కుతోచని పరిస్థితుల్లో వున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కలెక్టర్ సదరు కుటుంబం కోరిన విధంగా వారిని ఆదుకుని మానవత్వం చాటుకున్నారు. వారి స్వగ్రామం చేరేందుకు ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. వారి దుస్థితిని గమనించిన కలెక్టర్ వన్ స్టాప్ సెంటర్ ద్వారా నూతన వస్త్రాలు ఏర్పాటు చేయాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. దీనిపై జిల్లా అధికారులందరూ కూడా కలెక్టర్ తీసుకున్న చర్యలకు అభినందనలు తెలిపారు.

జూనియర్ డాక్టర్‌పై హత్యాచారాన్ని ఖండిస్తూ నిరసనలు



ఏలూరు అర్బన్ : సర్వజన ఆసుపత్రి వద్ద నిరసన తెలుపుతున్న వైద్యులు

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్

ఇటీవల కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ ఏలూరు సర్వజన ఆసుపత్రిలో వైద్యులు వినూత్నంగా నిరసన తెలిపారు. సోమవారం ఆస్పత్రిలో రక్తపు మరకలను పోలిన ఎర్రని మరకలతో నిండిన వైద్యులు ధరించే తెల్లకోటును చెట్టుకు వేలాడతీసి, వైద్యులపై జరుగుతున్న హింసను ప్రతిబింబించేలా 'తెల్ల కోటు ఎర్రబారుతుంది' అనే స్లోగన్ ఆ కోటుపై రాసి వినూత్నంగా తమ నిరసన తెలియజేశారు. వైద్యులపై, వైద్య విద్యార్థులపై జరిగే హింసను అరికట్టాలని, బాధితురాలికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చందన మాట్లాడుతూ కలకత్తాలో వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం, హత్య యావత్ దేశం సిగ్గుపడేలా ఉందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డాక్టర్ కావ్య, డాక్టర్ శ్రీలేఖ, డాక్టర్ లిల్లి, డాక్టర్ సంధ్య, డాక్టర్ నీలిమ, డాక్టర్ వోనా పాల్గొన్నారు.

కుక్కునూరు : కలకత్తాలోని వైద్యవిద్య కళాశాలలో ఓ జూనియర్ డాక్టర్‌పై కొంతమంది దుండగులు హత్యాచారం చేసి పైశాచికంగా వ్యవహరించి హత్యచేయడాన్ని నిరసిస్తూ రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కాదు రక్షణ కావాలి అను నినాదంతో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. దోషులను కఠినంగా శిక్షించాలని శ్లోక స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులందరూ కలిసి కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. శ్లోక స్కూల్ యజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్ : మహిళలపై ఆకృత్యాలకు, హత్యలకు పాల్పడకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చట్టం తీసుకురావాలని మహిళా సమాఖ్య ఐక్యవేదిక డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను నియంత్రించాలని కోరుతూ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని మాట్లాడుతూ ఇటీవల కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు హైమవతి, కార్యదర్శి శ్యామలా రాణి, ఐహెచ్‌ఆర్‌సి జిల్లా కార్యదర్శి ఎం.శిరీష, జి.సరస్వతి పాల్గొన్నారు.

ఏలూరు అర్బన్: జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఘటనకు సంఘీభావంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఏలూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ భవన్ నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, కలకత్తాలోని జూనియర్ డాక్టర్‌పై అత్యాచార, హత్య ఘటన ఎంతో దారుణమని, ఇలాంటి ఘటనలు జరగకుండా దోషులను కఠినంగా శిక్షించడానికి భారతదేశంలో ప్రత్యేకమైన చట్టాలను రూపొందించాలని కోరారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె.వరప్రసాదరావు, ఏలూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనేరు సీతారాం, భీమవరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి న్యూటన్, విద్యార్థులు పాల్గొన్నారు.




కుక్కునూరు : కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న చిన్నారులు

అక్రమాలపై విచారణ చేపట్టాలి : ఎంఎల్ఎ

దెందులూరు: వైద్యం పేరుతో ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఏలూరు పత్తేబాదకి చెందిన ప్రభ హాస్పిటల్ వైద్యులపై తగిన చర్యలు తీసుకుని మరొకరికి ఈ విధంగా కష్టం కలగకుండా చూడాలని దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్విని కోరారు. ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశం మందిరంలో సోమవారం ఉదయం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పలువురు నాయకులు, బాధితుల కుటుంబాలతో కలిసి ఆయన కలెక్టర్‌ను కలిసి పలు సమస్యలపై వినతులు సమర్పించారు. పెదవేగి మండలం వేగివాడకు చెందిన ఇద్దరు చిన్నారులు ఏలూరులోని ప్రభ ఆసుపత్రిలో వైద్యం పొందగా, వైద్యం వికటించి చిన్నారుల బంగారు భవిష్యత్‌కి ఇబ్బందిగా మారిందని, భాదితులు విషయం తెలిపినా కూడా ఆసుపత్రి వైద్యులు సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించారని, అటువంటి వైద్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై ప్రభుత్వ వైద్య బృందంతో కమిటీ వేసి, విచారణ చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. పెదవేగి మండల అధ్యక్షులు బొప్పన సుధా, సత్యనారాయణ పాల్గొన్నారు..

అన్నాచెల్లెళ్ల అనుబంధానికి గుర్తే రాఖీ

ఎంఎల్ఎలకు రాఖీ కట్టిన పలువురు


ఏలూరు సిటీ : ఎంఎల్‌కు రాఖీ కడుతున్న మహిళలు

ఏలూరు సిటీ: వెలకట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధన్ అని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి పేర్కొన్నారు. తోబుట్టువుల అనురాగాన్ని చాటుకునే రక్షాబంధన్ రోజున ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అక్కాచెల్లెమ్మలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు పవర్ పేటలోని టిడిపి కార్యాలయంలో సోమవారం రక్షాబంధన్ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలువురు మహిళలు ఎంఎల్ఎ బడేటి చంటికి రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎంఎల్ఎగా బాధ్యతలు స్వీకరించిన తాను రాబోయే కాలంలో మహిళలందరికీ అన్నగా తోడుగా ఉంటానని భరోసా కల్పించారు. తవ్వా అరుణకుమారి పాల్గొన్నారు.


దెందులూరులో..

దెందులూరు : తనపై ఎంతో అభిమానం చూపిస్తున్న నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఆడపడుచుకు ఒక అన్నగా, తమ్ముడిగా, బిడ్డగా అన్ని విధాల తాను అండగా ఉంటానని దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గ మహిళలకు భరోసా ఇచ్చారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని సోమవారం ఉదయం నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన కూటమి మహిళా నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎంఎల్ఎకు రాఖీ కట్టారు. ప్రతి ఒక్క ఆడపడుచు చూపిన అభిమానం వెలకట్ట లేనిదని ఎంఎల్ఎ అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుడిపూడి రేవతి, పాల్గొన్నారు.

బహుజన ఆఫీసర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ లలిత ఆధ్వర్యంలో ఏలూరు నియోజకవర్గ ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య(చంటి)ని కలిసి రాఖీపూర్ణిమ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలావాలతో సత్కరించి, రాఖీలు కట్టడమైంది. నాగమణి, భ్రమరాంబ, కుమారి, జ్యోతి, దేవరకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హత్యాచారయత్న నిందితులను కఠినంగా శిక్షించాలి


జెసికి వినతిని అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి – ఏలూరు అర్బన్

ఏలూరులో మహిళపై మద్యం మత్తులో ముగ్గురు యువకులు హత్యాచారయత్నంకు పాల్పడిన ఘటనను ఖండిస్తూ సోమవారం సిపిఐ, సిపిఎం అఖిల నాయకుల బృందం జెసి, ఎఎస్‌పిను కలసి వినతిని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్‌లు మాట్లాడుతూ ఏలూరులో మహిళపై జరిగిన ఘటనపై పూర్తి దర్యాప్తు జరపాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మహిళలపై ఇటువంటి అఘాయిత్యాలు జరగకుండా కఠినచర్యలు చేపట్టాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో అత్యాచారాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, వీటిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా సినిమాలలో అశ్లీలత, హింసను నిరోధించాలని, ఇంటర్నెట్‌లో పోర్న్ వీడియోలు నిషేధించాలని డిమాండ్ చేశారు. ఏలూరు అత్యాచారయత్న బాధితురాలు కుటుంబ పనులు లేక పొట్టకూటి కోసం స్వగ్రామం నుంచి ఏలూరు వచ్చి నివసిస్తుందని, ఆమెకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, హాస్టల్‌లో ఉండి స్కూలుకు వెళు తున్నారని తెలిపారు. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం, తదితర వార్తలపై దర్యాప్తు చేయాలని వారు కోరారు. సిపిఐ నగర కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఎం నగర కమిటీ సభ్యులు వివివిఎన్.ప్రసాద్, సిపిఐ మహిళ సమాఖ్య నాయకులు ఎ.లక్ష్మీ ఇందిరా పాల్గొన్నారు.